గిర్మాజీపేట: దీపావళి వేడుకల్లో పాల్గొన్న నన్నపునేని కుటుంబ సభ్యులు

నర్సంపేట : పటాకులు కాలుస్తున్న ఎమ్మెల్యే దొంతి కుటుంబ సభ్యులు

ఘనంగా దీపావళి వేడుకలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: దీపావళి పర్వదిన వేడుకలను జిల్లావ్యాప్తంగా గురు, శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హనుమకొండలోని ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించుకున్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోలో లక్ష్మీదేవిని అలంకరించారు. డీఎం ప్రసూనలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వరంగల్ శివనగర్‌లో తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తన కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే, వర్ధన్నపేట, సంగెం, గీసుగొండ, నెక్కొండ, పర్వతగిరి మండలాల్లో దీపావళి వేడుకలు అంబరాన్నంటాయి.

పండుగపూట కరెంట్ కోత!

ఇంటి ఎదుట వెలుగుతున్న దీపాలు

కాశీబుగ్గ, నవంబర్ 1: దీపావళి రోజు కాశీబుగ్గలో చిమ్మచీకట్లు అలుముకున్నాయి. గురువారం రాత్రి స్థానికులు బంధువులు, స్నేహితులతో కలిసి ఇండ్లను విద్యుద్దీపాలతో అలంకరించి ఇంటి ముందు దీపాలు ఏర్పాటు చేసుకున్నారు. పటాకులు కాలుస్తూ సంబురాలు ప్రారంభించారు. ఇంతలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. రాత్రి 10 నుంచి 12 గంటల కరెంట్ పోయింది. దీంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. విద్యుత్ అధికారులకు ఫోన్ చేస్తే లైన్‌లో సమస్యలు ఉన్నాయని, మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు. మొత్తానికి దీపావళి పండుగను దీపాల వెలుతురులో జరుపుకోవాల్సి వచ్చిందని స్థానికులు వాపోయారు.

చాంపియన్‌గా నిలిచిన వరంగల్ ఐఎంఏ

అవార్డు అందుకుంటున్న ప్రతినిధులు

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 1: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అందించిన సేవలు, సంఘం ఆధ్వర్యంలో సభ్యుల సంక్షేమానికి చేపట్టిన చర్యలను దృష్టిలో ఉంచుకొని అందించే ఓవరాల్ చాంపియన్ అవార్డు వరంగల్ ఐఎంఏ విభాగం దక్కించుకుంది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డును వరంగల్ విభాగం ప్రతినిధులకు అందజేశారు. ముఖ్య అతిథులుగా ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుషాలి, అమెరికన్ ఫిజీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కత్తుల సతీశ్, డాక్టర్ రవీందర్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళీప్రసాద్ హాజరై ఈ అవార్డును అందజేశారు. అనంతరం వరంగల్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ అన్వర్‌బాషా, కార్యదర్శి బింగి శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ శ్రవణ్‌కుమార్‌ను రాష్ట్ర కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ బందెల మోహన్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా సమైక్యతా దినోత్సవం

వరంగల్‌చౌరస్తా/కాశీబుగ్గ, నవంబర్ 1: దేశ ఐక్యతకు మార్గదర్శకుడిగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మామునూరు నాలుగో బెటాలియన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ బి.రాంప్రకాశ్ పాల్గొని పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత బెటాలియన్ సిబ్బందితో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కృష్ణప్రసాద్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు, అశోక్, కృష్ణ పాల్గొన్నారు. అలాగే, కాశీబుగ్గ వెంకట్రామా జంక్షన్‌లోని దివంగత మాజీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు కుసుమ సతీశ్, డాక్టర్ వన్నాల వెంకటరమణ, రత్నం సతీశ్‌షా, సముద్రాల పరమేశ్వర్, ఏ రఘునారెడ్డి పాల్గొన్నారు.

ఫోన్ పోతే ఫిర్యాదు చేయాలి : సీపీ

ఫోన్‌ను అప్పగిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

నయీంనగర్, నవంబర్ 1 : ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే చింతించొద్దని, తక్షణమే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సెల్‌ఫోన్ రికవరీ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల ఆచూకీ కనుగొని, బాధితులకు అందజేశారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 8,226 మంది సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా, 4,931 సెల్‌ఫోన్లను గుర్తించి ఇప్పటి వరకు 3,257 ఫోన్లను యజమానులకు అప్పగించామన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

నెక్కొండ, నవంబర్ 1: సూరిపల్లికి చెందిన గీత కార్మికుడు దొమ్మటి అనిల్ తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం అతడు తాటిచెట్టు ఎక్కుతుండగా మోకు జారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స కోసం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా అనిల్‌ను మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతు రమేశ్ పరామర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎన్యూమరేటర్లు విధిగా కుటుంబ వివరాలు సేకరించాలి
- వారి ఆర్థిక స్థితిగతులను నమోదు చేయాలి
- సమావేశంలో కలెక్టర్ సత్య శారద
- జిల్లావ్యాప్తంగా శిక్షణ తరగతులు

వర్ధన్నపేట: అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ సత్య శారద

వర్ధన్నపేట/దుగ్గొండి, నవంబర్ 1: ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణనను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న కుల గణన శిక్షణకు శుక్రవారం ఆమె హాజరై మాట్లాడారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓటర్ల సమగ్ర లెక్కను తేల్చేందుకు ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకు కుల గణన చేపట్టనున్నట్లు చెప్పారు. కులాల గణన నిర్వహించే ఎన్యూమరేటర్లు విధిగా ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిగా సేకరించాలని సూచించారు. అంతేకాకుండా వారి కుటుంబ సభ్యులు ఏ వృత్తుల్లో ఉన్నారు, విద్యాభ్యాసం, ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా పూర్తి వివరాలను తీసుకోవాలని సూచించారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా సిబ్బంది కుల గణన చేసేలా శిక్షణ శిబిరంలో అధికారులు ఎన్యూమరేటర్లకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే, సిబ్బంది కుల గణన విషయంలో ఎక్కడా పొరపాట్లు చేయకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో గూడూరు రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటరమణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, దుగ్గొండి మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ కులగణన, కుటుంబ సర్వేపై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుగ్గొండి మండల వ్యాప్తంగా కులగణన సర్వేను గ్రామాల వారీగా సమగ్రంగా చేపట్టాలని సూచించారు. ప్రతి కుటుంబ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, ఎంపీవో శ్రీధర్ పాల్గొన్నారు.

సర్వేను పటిష్టంగా నిర్వహించాలి

చెన్నారావుపేట/సంగెం/గీసుగొండ: సామాజిక, ఆర్థిక సర్వేను పటిష్టంగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఎంపీవో శ్రీధర్ రాజు, మిషన్ భగీరథ ఏఈ రణధీర్, పీఆర్ ఏఈ, కార్యదర్శులు, సూపర్‌వైజర్లు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. సంగెం రైతు వేదికలో ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పక్కాగా సర్వే చేయాలని సూచించారు. సంగెం మండలంలో 15,437 కుటుంబాలు ఉన్నాయని, 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించామని, 1500 కుటుంబాలకు ఒక సూపర్‌వైజర్ ఉంటాడని చెప్పారు. శనివారం నుంచి ఇంటింటికీ వెళ్లి స్టిక్కరింగ్ వేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీవో కొమురయ్య, ఏపీఎం కిషన్ పాల్గొన్నారు. గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఇంటింటా సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేశ్ మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించి, ఈ నెల 16 వరకు పూర్తి చేయాలని సూచించారు. సర్వేకు మండలంలో 84 మంది ఎన్యూమరేటర్లు పని చేస్తారని, 10 మంది సూపర్‌వైజర్లను నియమించామని, సర్వే రిపోర్టును సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. 56 ప్రధాన ప్రశ్నలతోపాటు మరో 19 అనుబంధ ప్రశ్నలతో కూడిన సమాచారంతో సర్వే చేస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, సూపరింటెండెంట్ కమలాకర్, డీటీ రవీందర్, ఎంపీవో ప్రభాకర్, అధికారులు సురేశ్‌కుమార్, హరిప్రసాద్‌బాబు, వేణు, విజయ, లక్ష్మి, సుజాత, చంద్రకాంత్ పాల్గొన్నారు.

కచ్చితమైన సమచారం సేకరించాలి

రాయపర్తి/పర్వతగిరి: రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టనున్న సర్వేలో ఎన్యూమరేటర్లు ప్రజల నుంచి కచ్చితమైన సమాచారం సేకరించాలని తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇచ్చారు. తగిన ఆధారాలను పరిశీలించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, ఎంపీవో కూచన ప్రకాశ్, ఏవో గుమ్మడి వీరభద్రం, ఏఎస్‌వో కల్యాణ్, ఏపీఎం రాపాక కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, మాధవీలత, కార్యదర్శులు, కారోబారుర్లు, వీవోఏలు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అలాగే, పర్వతగిరిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు ఎంపీడీవో మాలోత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్, ఏఎస్‌వో, ఆర్ఐ, కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వివరాలతో సర్వే చేయాలి

వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి 18 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వేను సమగ్ర వివరాలతో నిర్వహించాలని గ్రేటర్ అదనపు కమిషనర్ జోనా అన్నారు. శుక్రవారం కాశీబుగ్గ సర్కిల్ పరిధిలో సర్వే నిర్వహించనున్న ఎన్యుమరేటర్లకు డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో పాటు అంగన్వాడీ టీచర్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు ప్రభుత్వం 73 ప్రశ్నలతో చేపట్టనున్న సర్వే వివరాలతో శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోలీస్ అకాడమీ నిర్వాహకుడి అరెస్ట్

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 1: అవమానం తట్టుకోలేక మహిళ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనలో అయాన్ పోలీస్ ట్రైనింగ్ అకాడమీ నిర్వాహకుడు మహ్మద్ అన్వర్‌ను మామునూరు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఇటీవల అకాడమీ ఆవరణలో తన వద్ద అకౌంటెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న మహిళతోపాటు ఆమె తండ్రిపై చెప్పుతో దాడి చేశాడు. మనస్తాపంతో బాధితురాలు తన స్వస్థలమైన ఖమ్మంలో ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు అన్వర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు మామునూరు సీఐ రమేశ్ తెలిపారు.

మద్యం షాపులో ఘర్షణ.. ఒకరికి గాయాలు

నర్సంపేట/నర్సంపేటరూరల్, నవంబర్ 1: నర్సంపేట పట్టణం సర్వాపురం శివారు నర్సంపేట-మహబూబాబాద్ ప్రధాన రహదారిలోని భైరవ మద్యం షాపులో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగి ఒకరికి గాయాలయ్యాయి. భైరవ వైన్స్‌లోని పర్మిట్ రూమ్‌లో గురువారం మధ్యాహ్నం ఇద్దరు మద్యం తాగుతూ గొడవపడ్డారు. రచ్చ రఘు, గజ్జల దత్తు కలిసి లింగాల సారంగపాణితో గొడవపడ్డారు. దీంతో సారంగపాణి కిందపడిపోగా తలకు గాయాలయ్యాయి. అతడిని దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పెద్దమ్మ, దుర్గమ్మ ఆలయాల్లో చోరీ.. ఆభరణాలు మాయం

వర్ధన్నపేట, నవంబర్ 1: మండలకేంద్రం సమీపంలోని కోనారెడ్డి చెరువు కట్టపై ఉన్న పెద్దమ్మ, దుర్గమ్మ ఆలయాల్లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆలయాల తలుపులు తీసి ఉండడంతో పలువురు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఆలయాల వద్దకు చేరుకొని పరిశీలించగా హుండీలు, అమ్మవారి బంగారు పుస్తెలతాడు, ముక్కుపుడక కనిపించలేదు. చుట్టుపక్కల పరిశీలించడంతో వెనుక భాగంలో హుండీలు కనిపించాయి. కానుకలను దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

అక్రమ వసూళ్లపై పోలీసులకు ఫిర్యాదు

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 1: గుడిసెకాలనీలో పట్టాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై మామునూరు పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. లక్ష్మీపురం ప్రభుత్వ భూమిలో ఇంటి పట్టాలు ఇప్పిస్తామని బక్క చిరంజీవి(చరణ్) సుమారు రూ. 25 వేలు తీసుకున్నాడని వారు తెలిపారు. తమ డబ్బులు ఇవ్వాలని కోరగా దురుసుగా ప్రవర్తించాడని బాధితులు పోలీసులను ఆశ్రయించారు. గురువారం బాధితులు జన్ను శోభ, మడిపెల్లి నాగేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ప్లీనరీ సమావేశాల కరపత్రాల ఆవిష్కరణ

చెన్నారావుపేట, నవంబర్ 1: ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరీ కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రాన్ని శుక్రవారం మండలకేంద్రంలో మండల నాయకుడు అలువాల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ నెల 3న హైదరాబాద్‌లోని ఆదిబట్లలో డీఎస్పీ పార్టీ మొదటి ప్లీనరీ సమావేశం జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంతెన బాబు, సామ్యేల్, కేశపాక వంశీ, సుంకరి రాజు, బొమ్మకంటి సందీప్, రాజేందర్ పాల్గొన్నారు.

మినీ స్టేడియంలో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు

నర్సంపేట, నవంబర్ 1: పట్టణంలోని మినీ స్టేడియంలో కబడ్డీ కోర్టుకు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, 18వ వార్డు కౌన్సిలర్ బత్తిని రాజేందర్ గురువారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి టీవీఎల్ సత్యవాణి, మున్సిపల్ కమిషనర్ జోహ్నా, అథ్లెటిక్ కోచ్ ఈసాల లక్ష్మయ్య, యాట రవికుమార్, ఉరుసుల శేఖర్ పాల్గొన్నారు.

వరంగల్ డీఎంహెచ్‌వోగా సాంబశివరావు

గిర్మాజీపేట, నవంబర్ 1: డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వెంకటరమణ కరీంనగర్‌కు బదిలీపై వెళ్లారు.

మండల దీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్, నవంబర్ 1: భద్రకాళీ రోడ్డులోని ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలోని భక్త సేవాశ్రమంలో వ్యవస్థాపకుడు టీఆర్ బాలసుబ్రహ్మణ్యశర్మ చేతుల మీదుగా కార్తీకమాసం మండల దీక్ష వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. శనివారం నుంచి అయ్యప్ప భక్తులకు మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మొదటిసారి మాలధారణ చేసే బాలలకు ఉచిత మాలధారణతోపాటు శేషవస్త్రాలు అందించనున్నట్లు తెలిపారు.

శృంగేరి శంకరమఠంలో పూజలు

పోచమ్మమైదాన్, నవంబర్ 1: అమావాస్య సందర్భంగా వరంగల్‌లోని శ్రీశృంగేరి శంకరమఠంలో శారదాంబ అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానార్చకుడు సంగమేశ్వరజోషి ఆధ్వర్యంలో అభిషేకం, అలంకరణ, చండీహోమం నిర్వహించారు. అలాగే, దీపావళి అమావాస్య సందర్భంగా వరంగల్ ములుగురోడ్డులోని గణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో అనఘా మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, మహా మంగళ హారతులు, శ్రీధనలక్ష్మి పూజ జరిపారు. అనంతరం భక్తులకు నాణేలు అందించారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ

చెన్నారావుపేట, నవంబర్ 1: చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు కాంగ్రెస్ మండల నాయకుడు తొగరు చెన్నారెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే మాధవరెడ్డి చేతులమీదుగా టీ షర్ట్స్ పంపిణీ చేశారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో అండర్-14, 17 విభాగాల్లో పాల్గొనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టీ షర్ట్స్ అందించారు.

బాధిత కుటుంబాలకు పెద్ది పరామర్శ


దుగ్గొండి: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ/దుగ్గొండి, నవంబర్ 1: నెక్కొండ మండలం గొల్లపల్లికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి తల్లి సత్తెమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. అలాగే, తోపనపల్లి మాజీ సర్పంచ్ బండారు బాబు భార్య పద్మ ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పెద్ది వెంట సొసైటీ చైర్మన్ మారం రాము, న్యాయవాది రమేశ్ యాదవ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్‌యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు. అనంతరం నెక్కొండలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఈదునూరి యాకయ్యను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా దుగ్గొండి మండలం నాచినపల్లిలో మాజీ ఎంపీటీసీ నాగణబోయిన మమతా మోహన్ తాత ఆగయ్య, దార ప్రసాద్, ఒడ్డెపల్లి శివకుమార్ కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'గర్జనను విజయవంతం చేయాలి'

గిర్మాజీపేట/నర్సంపేట, నవంబర్ 1: వరంగల్‌లో ఆదివారం నిర్వహించనున్న చలో వరంగల్ ఉద్యమకారుల గర్జన సభను విజయవంతం చేయాలని బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మపురి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం హంటర్ రోడ్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ బహుజన సంఘం నాయకులు అల్లి అజయ్, నవీన్, మడిపల్లి నాగరాజు, పనికల శ్రీనివాస్, ఐతం నగేశ్, దార శివ పాల్గొన్నారు. అలాగే, నర్సంపేటలో ఉద్యమకారుల గర్జన సభ వాల్ పోస్టర్లను టీఎస్ జాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటి రాంచందర్, బోనగాని రవీందర్, సాంబరాతి మల్లేశం, జావిద్, రామగిరి మాధవి, కాసాని పద్మ, మాటేటి రజిత, బొట్టు సరోజన, మట్టివాడ సుజాత, ఏ జగన్, కే ప్రణయదీప్‌మాదిగ, వాసునాయక్, జగన్‌నాయక్, గిరిగాని సుదర్శన్‌నాయక్, పండగ శ్రీనివాస్, గుంటి సంజీవ, సోల్తి సాయికుమార్, రాజశేఖర్, మోడం రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

భిలావరంగల్: శివనగర్‌లో జెండాను ఎగురవేస్తున్న ప్రధాన కార్యదర్శి రమేశ్

భిలావరంగల్/నర్సంపేట/వర్ధన్నపేట/నెక్కొండ, నవంబర్ 1: ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా శివనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి గన్నారపు రమేశ్, షేక్ బాషుమియా జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. నర్సంపేటలో ఏఐటీయూసీ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జలగం భిక్షపతి జెండాను ఆవిష్కరించారు. నెక్కొండలోని అంబేద్కర్ కూడలిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు జెండాను ఎగురవేశారు.

క్రీడల్లో జ్యోతిబా పూలే విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఖానాపురం, నవంబర్ 1: ఐనపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ జయశ్రీ తెలిపారు. ఇటీవల హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్- 14, 17 కేటగిరీల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్‌లో ఉత్తమ ప్రదర్శన చేసి జిల్లా ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు పీఈటీ లావణ్య అభినందించారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రాములు

ఖానాపురం, నవంబర్ 1: బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మనుబోతులగడ్డకు చెందిన మారబోయిన రాములును నియమించినట్లు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగల శ్రీనివాస్ చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన డ్యాగల శ్రీనివాస్‌కు రాములు కృతజ్ఞతలు తెలిపారు.

వడ్లకొండలో రవికి నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

పర్వతగిరి/వర్ధన్నపేట, నవంబర్ 1: పర్వతగిరి మండలంలోని కల్లెడ, వడ్లకొండలో పలు కుటుంబాలను గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వడ్లకొండలో మోడం లక్ష్మమ్మ, పోతుగంటి వెంకటేశ్వర్లు, కొంగమల్లయ్య, మల్యాల రవి కుటుంబాలు